క్షతగాత్రులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే అరెకపూడి

కూకట్‌పల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ సిలిండర్ ప్రమాదవశాత్తు పేలి ఏడుగురికి తీవ్రగాయాలు కావడంతో వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వం తరఫున వారిని ఆదుకుంటామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్‌పల్లి డివిజన్ ఆస్బెస్టాస్ కాలనీలో గురువారం ఉదయం ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలడంతో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. భవనం కూడా కూలిపోయిన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సంఘటన స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనపై పూర్తి వివరాలు స్థానికులనడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని, గాయపడినవారికి మెరుగైన వైద్యం అందేలా చూస్తామని బాధితులు ధైర్యంగా ఉండాలని కోరారు. తనవంతు ఆర్థికసాయం కూడా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సీఐ నర్సింహా, కాలనీఅధ్యక్షుడు నరేశ్, మాజీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, నాయకులు ఎల్లంనాయుడు, మహమ్మద్ హుసేన్, రఫిక్, నర్సింలు పాల్గొన్నారు.



రాజేందర్‌కు ఎల్‌వోసీని అందజేస్తున్న బండి రమేష్‌తో కాంగ్రెస్ నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

బాలానగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ రాజూ కాలనీ నివాసి రాసమల్ల అనసూయ (69)కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును (ఎల్‌వోసీ) కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అనసూయ కుమారుడికి రూ.4లక్షల చెక్కును అందజేశారు. అనసూయకు స్టంట్, వీఎల్ బెలూన్ సర్జరీ చేయాలని వైద్యులు సూచించడంతో కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావును కలిసి పరిస్థితిని వివరించారు. దీంతో సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేయించగా మంజూరైన ఎల్‌వోసిని అనసూయ కుమారుడికి పార్టీ కార్యాలయంలో బండి రమేష్ అందజేశారు. కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, లక్ష్మయ్య, దినేష్‌కుమార్, సాధుప్రతాప్‌రెడ్డి, గంధం రాజు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి సర్కిల్ ఎస్‌డబ్ల్యూఎం డీఈఈ బదిలీ

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ ఎస్‌డబ్ల్యూఎం డీఈఈ వేజెండ్ల శ్రీనివాసరావు గురువారం బదిలీ అయ్యారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక నేపథ్యంలో ఈ మేరకు ఆయనను యూసఫ్‌గూడ సర్కిల్‌కు బదిలీ చేస్తూ జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. కాగా, కూకట్‌పల్లి సర్కిల్‌లో ఏడాది కాలంగా పనిచేసిన శ్రీనివాసరావు.. చెరువులు, కుంటల వద్ద గ్యాంగ్ వర్క్స్, చెత్త పడేయకుండా సీసీ కెమెరాలు, ఇళ్లల్లో పనికిరాని వస్తువులు ఆర్ఆర్ఆర్ కేంద్రాలకు తరలింపుతో మంచి పేరు తెచ్చుకున్నారు. కాగా ప్రస్తుతం యూసఫ్‌గూడ సర్కిల్‌లో ఏఎంఓహెచ్‌గా పనిచేస్తున్న శివప్రసాద్ కూకట్‌పల్లి సర్కిల్‌కు బదిలీపై రానున్నారు.



బీసీల యుద్ధభేరి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొ. కోదండరాం

బీసీల యుద్ధభేరి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

బర్కత్‌పుర, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 31న రవీంద్రభారతిలో నిర్వహించే బీసీల యుద్ధభేరి మహాసభ వాల్ పోస్టర్‌ను టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, ప్రొఫెసర్ కోదండరాం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ గురువారం వేర్వేరుగా ఆవిష్కరించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ తెలిపారు. ఈ మేరకు వారిని మహాసభకు ఆహ్వానించినట్లు తెలిపారు.

భారత్‌కు బంగారు, కాంస్య పతకాలు



తనిష్క్ మురళీధర్ నాయుడు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరుగుతున్న 6వ 'ఏషియన్ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో స్టాండర్డ్ పిస్టల్ జూనియర్ మెన్ విభాగంలో భారత్ బంగారు, కాంస్య పతకాలను దక్కించుకుంది. ఈ నెల 30 వరకు జరిగే ఈ పోటీల్లో భారత్ తరఫున పాల్గొన్న హైదరాబాద్ వాసి కొడవలి తనిష్క్ మురళీధర్ నాయుడు 25 మీటర్ల రేంజ్‌లో బంగారు, కాంస్యం పతకాలు గెలుపొందాడు.

శృంగేరి శంకరమఠంలో 'జ్ఞాన యజ్ఞ మహోత్సవం'

అల్లాపూర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్ పరిధిలోని మోతీనగర్‌లో గల శృంగేరి శ్రీ శారదా శంకరమఠంలో సెప్టెంబరు 1 నుంచి 7 వరకు 'శ్రీమద్భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞ మహోత్సవం' నిర్వహిస్తున్నట్టు మఠం ప్రతినిధి సీఎస్ఆర్ మూర్తి తెలిపారు. బ్రహ్మశ్రీ శలాక రఘునాథ శర్మ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమాల్లో నిత్యం ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రవచనకర్త బ్రహ్మశ్రీ రఘునాథ శర్మచే 'శ్రీమద్భాగవతం' ముఖ్య ఘట్టాల దివ్య ప్రవచనం ఉంటుందని సీఎస్ఆర్ మూర్తి పేర్కొన్నారు.

అరెస్ట్ వారెంట్ పేరిట వృద్ధుడికి బెదిరింపు

రూ.33.40 లక్షలు వసూలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మీకు మానవ అక్రమరవాణా గ్యాంగుతో సంబంధాలున్నాయని, అరెస్ట్ వారెంట్ వచ్చిందని ఓ వృద్ధుడిని భయపెట్టిన సైబర్ నేరగాళ్లు అతని నుంచి రూ.33.40 లక్షలు వసూలు చేశారు. వివరాలిలా ఉన్నాయి. బోయినపల్లికి చెందిన వృద్ధుడి(73)కి జూలై 25న ఓ సైబర్ నేరగాడు ఫోన్ చేసి తనను తాను కర్నాటక క్రైం బ్రాంచ్ అధికారి గౌరవ్ సారథిగా పరిచయం చేసుకున్నాడు. మానవ అక్రమరవాణా కేసులో మీ ఆధార్ కార్డు ఆధారంగా బ్యాంకు ఖాతాల వినియోగం జరిగిందని, మీపై అరెస్ట్ వారెంట్ జారీ అయిందని భయపెట్టాడు. అందుకు సంబంధించి నకిలీ పత్రాలు చూపి, విచారణ పూర్తయ్యే వరకు ఎవరితో మాట్లాడవద్దని ఆదేశించాడు. తర్వాత వీడియోకాల్‌లో మాట్లాడిన సైబర్ నేరగాడు దయానాయక్‌గా పరిచయం చేసుకుని ఫండ్ వెరిఫికేషన్ అంటూ రూ.15 లక్షలు ఆర్‌బీఐ ఖాతాలకు బదిలీ చేయాలని సూచించాడు. తర్వాత పలు కారణాలు చూపుతూ పలుమార్లు డబ్బు బదిలీ చేయించుకున్నాడు. వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత డబ్బు మీ ఖాతాలో జమ చేస్తామని చెబుతూ ఆగస్టు 8 వరకు పలు దఫాలుగా ఆ డబ్బు వసూలు చేశాడు. డబ్బు ఎప్పుడు రీఫండ్ చేస్తారని ప్రశ్నించగా, అతను స్పందించడం మానేశాడు. దాంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం ఠాణాలో ఫిర్యాదు చేశాడు.

ఎస్‌సీఆర్‌లో మెడికల్ సర్టిఫికెట్ జారీ స్కాం

- సికింద్రాబాద్ డాక్టర్‌కు రూ.లక్ష లంచం ఎర
- ముగ్గురిపై సీబీఐ కేసు నమోదు

హైదరాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్) పరిధిలో మెడికల్ సర్టిఫికెట్ల స్కామ్ వెలుగు చూసింది. ఈ విషయమై ముగ్గురు వ్యక్తులపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కేసు నమోదు చేసింది. విజయవాడ సీనియర్ ప్యాసింజర్ మేనేజర్ ఒంటిపూడి శివనాగప్రసాద్‌కు జారీ చేయాల్సిన మెడికల్ సర్టిఫికెట్‌ను సికింద్రాబాద్ - లాలాగూడ సెంట్రల్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణ పెండింగ్‌లో పెట్టారు. ఈ సంగతి తెలుసుకున్న విజయవాడ రైల్వే ఆస్పత్రి ఆఫీసు సూపరింటెండెంట్ హస్మత్ అలీ బావమరిది షేక్ రసూల్ రంగంలో దిగాడు. నాగప్రసాద్‌కు మెడికల్ సర్టిఫికెట్ క్లియర్ చేయిస్తే రూ.లక్ష వస్తాయని రసూల్ తన బావకు చెప్పడంతో, తాను డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణతో మాట్లాడుతానని, ఆ డబ్బు తేవాలని అతను సూచించాడు. దాంతో నాగప్రసాద్ నుంచి రసూల్ ఆ మొత్తాన్ని సేకరించాడు. ఈ విషయం తెలిసిన డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణ సమాచారాన్ని సీబీఐకి చేరవేశాడు. ఈనెల 26న హస్మత్‌అలీ, రసూల్, నాగప్రసాద్‌లపై కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించామని సీబీఐ అధికారులు తెలిపారు.



మూసాపేటలో వినాయకుడి పూజలకు హాజరైన ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండిరమేశ్‌తో కాంగ్రెస్ నాయకులు



కూకట్‌పల్లి రామాలయం వద్ద వినాయక పూజల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు



వివేకానందనగర్‌లో వినాయక మండపం వద్ద పూజల్లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో గణపతి పూజల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

గణనాథుడికి ఘనంగా పూజలు

- వాడవాడలా మండపాల్లో వెలసిన భారీ గణేష్ విగ్రహాలు
- వైభవంగా భక్తుల పూజలు

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ, అల్లాపూర్, బాలానగర్, హైదర్‌నగర్, బాలానగర్/ ఓల్డుబోయినపల్లి/ఫతేనగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): విఘ్నాలను తొలగించే ఆదిదేవుడు వినాయకుడికి వాడవాడలా భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. కూకట్‌పల్లిలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో భారీ గణేష్ విగ్రహాలను ఏర్పాటుచేశారు. చవితి రోజు అన్ని మండపాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు జరిపించారు. మండపాలతో పాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. నిర్వాహకులు వారిని శాలువాలతో సత్కరించారు.

కనుల పండువగా కళ్యాణం

వరసిద్ధి వినాయక కళ్యాణ మహోత్సవాన్ని మూసాపేట గణపతి అసోసియేషన్‌లో వైభవంగా నిర్వహించారు. మూసాపేటలో ఏర్పాటు చేసిన తిరుపతి దేవాలయ సెట్టింగ్.. ద్వారాలతో పాటు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి రూపంలో వినాయకుడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. లక్ష్మపేట్ చిన్నారావు, సప్పిడి భాస్కర్ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్, తెలంగాణ రాష్ట్ర విద్యాకమిటీ సభ్యురాలు కందాడి జ్యోత్స్నశివారెడ్డి, సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమ, నల్గొండ గద్దర్ నర్సన్న, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకుడు నవీన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. మూసాపేటలో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ పలుమండపాలలో పూజల్లో పాల్గొన్నారు. ప్రధాన రోడ్డులోని మండపంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్‌లో పర్యటించి పలు కాలనీల్లో గణనాథుల దర్శనం చేసుకున్నారు. గాయత్రి నగర్, శ్రీ వివేకానంద నగర్, పర్వతానగర్‌లోని వినాయకుడి మండపాలలో విఘ్నేశ్వరులను దర్శించుకున్నారు. కార్యక్రమంలో అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం, గౌసుద్దీన్, గాయత్రి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాస రావు, జగన్నాథం పాల్గొన్నారు. కూకట్‌పల్లి అశోకా వన్ మాల్‌లో 92.7 బిగ్ ఎఫ్‌ఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎకోఫ్రెండ్లీ మట్టి గణపయ్య ఆకట్టుకుంటున్నాడు. ఆస్కార్ విజేత, సినీగేయ రచయిత చంద్రబోస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

- హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వివేకానందనగర్ గాంధీహైట్స్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద గణనాథుడికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ డివిన్ సాయినగర్ వెస్ట్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, కూకట్‌పల్లి రామాలయం వద్ద వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.



కూకట్‌పల్లి రామాలయం వద్ద పూజల్లో వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



మూసాపేటలో వినాయక పూజల్లో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



మూసాపేటలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి రూపంలో దర్శనమిస్తున్న గణనాథుడు

ఐడీఎల్ లేక్‌లో నిమజ్జనాలు షురూ



నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్ఈ చిన్నారెడ్డి

కూకట్‌పల్లి ఐడీఎల్ లేక్ (రంగదాముని చెరువు) బేబీ పాండ్స్‌లో వినాయక నిమజ్జనాలు షురూ అయ్యాయి. తొలిరోజు ఉదయం పూజలు చేసి సాయంత్రమే చిన్న ప్రతిమలను నిమజ్జనానికి తీసుకొచ్చారు. తొలి రెండు రోజులు రెండు క్రేన్‌లు వినియోగించారు. నిమజ్జన ప్రక్రియను గురువారం జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ ఎస్ఈ చిన్నారెడ్డి, మూసాపేట్ సర్కిల్ డీసీ ఇస్లావత్ సేవ పరిశీలించారు. కార్యక్రమంలో ఈఈ రమేష్, ఏఈఈ వర్షిణి, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జి ముడావత్ రంజిత్ తదితరులు ఉన్నారు.



కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లో అన్న సమారాధనకు రైస్ బ్యాగ్‌లు ఇస్తున్న ఎస్కే సత్తార్



కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో మట్టి గణపతి పూజల్లో అధ్యక్షుడు గోవర్దన్‌రెడ్డి, న్యాయవాదులు



కేపీహెచ్‌బీ విజయ గణపతి ఆలయ ప్రాంగణంలో గణపయ్యను దర్శించుకున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



కూకట్‌పల్లి అశోకా వన్ మాల్‌లో గ్రీన్ గణేషా



బాలాజీనగర్.. ముష్కిపేట్ లంబోదరుడి పూజల్లో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు



ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డితో కలిసి మూసాపేట్‌లో గణేష్ పూజల్లో పాల్గొన్న బాలానగర్ కాంగ్రెస్ నాయకులు



ఓల్డ్‌బోయినపల్లి వడ్డెరబస్తీలో అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ నర్సింహయాదవ్



బాలానగర్‌లో పూజలు చేస్తున్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, మాధవిరెడ్డి దంపతులతో బీఆర్ఎస్ నాయకులు

వరదనీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలి: నార్నె



అధికారులతో కలిసి అపార్ట్‌మెంట్ వద్ద వరదనీటి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ భాగ్యనగర్ కాలనీ పద్మావతి ప్లాజా, కేఎస్ బేకరీ రోడ్‌లో భారీ వర్షాలకు అపార్ట్‌మెంట్ సెల్లార్ మునుగుతుందని స్థానికులు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కార్పొరేటర్ గురువారం అపార్ట్‌మెంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు అపార్ట్‌మెంట్ సెల్లార్ మునుగుతుందని, సమస్యను గుర్తించి పరిష్కరించాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. ప్రజలకు ఇబ్బందులు పడకుండా వరదనీరు సాఫీగా వెళ్లేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కార్పొరేటర్ చర్చించారు. కాలనీల్లో సమస్యలు పరిష్కారం, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. డివిజన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహదేవ్, ఎస్ఆర్‌పీ సత్యనారాయణ, హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్ సూపర్‌వైజర్ నరేంద్ర, హైడ్రా సూపర్‌వైజర్ పృథ్వీ, కాలనీ వాసులు పాల్గొన్నారు.



కమాన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

ఫిరోజ్‌గూడ కమాన్ పనుల పరిశీలన

బాలానగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సొంత నిధులతో బాలానగర్ ఫిరోజ్‌గూడ ఎంట్రన్స్ వద్ద నిర్మిస్తున్న కమాన్ (ముఖద్వారం) నిర్మాణం పనులను కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు కావలసిన అభివృద్ధి పనుల కోసం సొంత నిధులను సైతం ఖర్చు చేస్తున్న ఎమ్మెల్యేకు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎడ్ల ప్రభాకర్, కృష్ణమూర్తి, ఎర్రమహేష్, శశి ముదిరాజ్, చంద్రమౌళి, మల్లికార్జున్, మందడి సుధాకర్‌రెడ్డి, గౌతమ్ తదితరులు కార్పొరేటర్ వెంట ఉన్నారు.

'మెట్టు సాయికుమార్‌పై చర్యలు తీసుకోవాలి'

బాలానగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మత పరమైన మనోభావాలను దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డిని పోలిన గణేశుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి వినాయకుడిని అపవిత్రం చేశారంటూ గణేష్ మండప నిర్వాహకుడు, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్‌పై తెలంగాణ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ గురువారం బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉద్దేశపూర్వకంగానే రేవంత్‌రెడ్డిని పోలిన గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి హిందూ సాంప్రదాయాలను కించ పరిచే విధంగా ఏకదంతుడి దివ్య రూపాన్ని అవమానించారని, ఆ వ్యక్తిపై చర్యలు చేపట్టాలని రెండు పేజీల ఫిర్యాదును బాలానగర్ ఎస్హెచ్‌ఓ మహ్మద్ హాజీ మియాకు తన అనుచరులతో కలిసి ఫిర్యాదు చేశారు.

కత్తిరించిన కేబుళ్లు రోడ్డుమీదే..



ఓ కాలనీలో జెండా దిమ్మ వద్ద పడేసిన కేబుల్ బండిళ్లు

అల్లాపూర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున జరిగిన దుర్ఘటన తదితర కారణాలతో అనేక చోట్ల విద్యుత్ శాఖ స్తంభాలకు బిగించిన కేబుళ్లను కత్తిరించిన విషయం విదితమే. ఈ కేబుల్ బండిళ్లు ఎక్కడికక్కడ వదిలేయటంతో వాహనదారులకు ప్రమాదం స్తంభాల స్థాయి నుంచి నేల మీదకు వచ్చిందని పలువురు విమర్శిస్తున్నారు. అసలే వానలు, అందునా వినాయకుడి మండపాలు రాత్రిళ్లు కరెంటు పోతే కేబుల్ బండిళ్లు కనిపించక ద్విచక్రవాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. అల్లాపూర్ డివిజన్ పర్వతా నగర్, వివేకానంద నగర్, తులసి నగర్, లక్ష్మీ నగర్, న్యూ అల్లాపూర్ గాయత్రి నగర్, శివాజీ నగర్, రాజీవ్ గాంధీ నగర్, హరి నగర్, వి.రామారావు నగర్‌లోనూ ఇదే పరిస్థితి. కత్తిరించిన కేబుళ్లను తరలించాల్సిన కనీస బాధ్యతలు తీసుకోకుండా అటు ఆ శాఖ కానీ, ఇటు జీహెచ్‌ఎంసీ కానీ పట్టించుకున్న పాపాన పోలేదు.

సీఎం వ్యక్తిగత సహాయకుడి తండ్రికి నివాళి



రాంచంద్రారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సత్యం


బాలానగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రాంచంద్రారెడ్డికి తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకెపల్లి సుధీర్‌రెడ్డి, టీపీసీసీ సెక్రెటరీ గజ్జిభాస్కర్‌తో కలిసి కూకట్‌పల్లి కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం రాంచంద్రారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నాగర్‌కర్నూల్ తిరుమలాపూర్ గ్రామానికి వెళ్లి జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి సత్యం తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

జంట సర్కిళ్ల హైడ్రా 24/7 అందుబాటులో..

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో హైడ్రా, డీఆర్ఎఫ్ బృందాలు 24/7 పనిచేస్తున్నాయి. కూకట్‌పల్లి సర్కిల్ హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్లు. మూసాపేట్ సర్కిల్ కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, అల్లాపూర్, మూసాపేట్, ఫతేనగర్ డివిజన్లు ఉన్నాయి. నాలాలు పొంగుతున్నా, భూగర్భ డ్రైనేజీలు, రోడ్లు బ్లాక్ అయినా, చెట్లు విరిగి పడ్డా, విద్యుత్ స్తంభాలు విరిగినా ఇతరత్రా ఇబ్బందులు ఉంటే హైడ్రాకు ఏ సమయంలోనైనా ఫోన్‌చేయవచ్చు. మీరు చేయాల్సిందల్లా మీరు నివసిస్తున్న కాలనీ లేదా బస్తీ, డివిజన్ పేరు తెలియజేస్తే అక్కడ ఉన్న సిబ్బంది 5-10 నిమిషాల్లో హైడ్రా, డీఆర్ఎఫ్ మాన్‌సూన్ బృందాలు చేరుకుంటాయని జంట సర్కిళ్ల ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సమస్యలు పరిష్కరించేందుకు మూడు షిఫ్ట్‌లలో 24 గంటలు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఆపదలో ఉంటే తక్షణమే మాకు తెలియజేస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కింది నంబర్ల ఫోన్ చేయవచ్చు.

హైడ్రా కంట్రోల్ రూం నంబర్ 9000113667.
కూకట్‌పల్లి సర్కిల్ 6309062594 - మూసాపేట్ సర్కిల్ 8121041529
జంట సర్కిళ్ల ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్ 8712407139.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



బాలానగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి ఎన్ఆర్ఎస్ఏ గేటు ఎదురుగా ఉన్న బాలానగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని బాలానగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి వెళ్లి విచారించగా చనిపోయిన వ్యక్తి బాలానగర్‌లో భిక్షాటన చేస్తూ ఉండే వాడని సొంతూరు, బంధువులు ఎవరో తెలియదని వారు పోలీసులకు తెలిపారు. దీంతో బాలానగర్ సీఐ నర్సింహరాజు ఆదేశాలతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకున్న ఎస్హెచ్‌ఓ హాజీమియా మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించి మృతుడి వివరాల కోసం ఆరా తీస్తున్నాడు. మృతుడు నలుపు రంగు ప్యాంటు, నీలం రంగు షర్టు ధరించి ఉన్నాడని, వ్యక్తిని ఎవరైనా గుర్తు పడితే 9490617114, 8712663384 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 29, వంకాయ 23, బెండకాయ 45, పచ్చి మిర్చి 35, బజ్జీ మిర్చి 45, కాకరకాయ 23, బీరకాయ 35, క్యాబేజీ 12, బీన్స్ 60, క్యారెట్ 40, గోబి పువ్వు 25, దొండకాయ 35, చిక్కుడు కాయ 45, గోరు చిక్కుడు 28, బీట్‌రూట్ 21, క్యాప్సికం 41, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 16, సొరకాయ 20, పొట్లకాయ 28, కంద 40, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-12, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 45, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 4-5, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


ఆదర్శనగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

●ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

షాపూర్‌నగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): వరదనీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు గాజులరామారం డివిజన్ ఆదర్శనగర్ కాలనీలోని ఇళ్లలోకి నీరు చేరిందని తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం ఆ కాలనీకి వెళ్లి వరద నీటి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి వరద, మురుగునీటి సమస్యలను పరిష్కరించామని, ఎత్తైన కాలనీల నుంచి వస్తున్న వర్షపు నీరు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి చేరుతోందని ఆయన అన్నారు. ఎస్ఎన్‌డీపీ పథకం కింద ఇప్పటికే అనేక నాలాలను అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా వర్షపు నీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులకు ఫోన్ చేసి యుద్ధప్రాతిపదికన ఆదర్శనగర్ కాలనీలోని వరద నీటి సమస్యను పరిష్కరించడంతో పాటు సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గోపా ల్, ప్రధాన కార్యదర్శి సాగర్‌రావు, కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి, సలహాదారు దయాకర్, స్థానికులు కృష్ణ, గోపాల్‌రెడ్డి శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యుత్ పోరాట అమరులకు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

విద్యుత్ పోరాట అమరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి: సీపీఐ

జీడిమెట్ల, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): బషీరాబాగ్ విద్యుత్ పోరాటంలో అమరులైన వారి త్యాగాలు వృథా కాలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్ అన్నారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీలను పెంచవద్దంటూ రైతాంగం చేసిన పోరాటంలో పోలీస్ తూటాలకు బలైన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డిల త్యాగాన్ని స్మరించుకుంటూ గురువారం జగద్గిరిగుట్టలోని అమర వీరుల స్తూపం వద్ద సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అప్పటి ప్రభుత్వ నిరంకుశత్వాన్ని వ్యతిరేకిస్తూ నిర్వహించిన పోరాటంలో అమరులైన వారి కుటుంబాలను నేటి ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్‌రావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, సీనియర్ నాయకులు వెంకటేష్, కత్తుల దుర్గయ్య, బాబు, సహదేవరెడ్డి, డప్పు రామస్వామి, తొండ వెంకట్, రాజు, చారి, ఇమామ్, మహ్మద్,వేణు పాల్గొన్నారు.

'అమరవీరుల బలిదానంతోనే రైతులకు ఉచిత విద్యుత్'

షాపూర్‌నగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ పోరాట అమరవీరుల బలిదానమే ఈరోజు రైతులు, పేదలకు ఉచిత కరెంట్ అమలవుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ పార్టీ కార్యాలయంలో అమరవీరులు విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, బాలస్వామిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో సత్యం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ముగ్గురు అమరులై 25 సంవత్సరాలు కావస్తుందన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్ల కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, లింగస్వామి, మండల కమిటీ సభ్యులు అంజయ్య, స్వాతి, తిమ్మప్ప, మధు, ఖలీల్, చంద్రకాంత్, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సీఆర్‌లో మెడికల్ సర్టిఫికెట్ జారీ స్కాం

- **సికింద్రాబాద్ డాక్టర్‌కు రూ.లక్ష లంచం ఎర**
- **ముగ్గురిపై సీబీఐ కేసు నమోదు**

హైదరాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్) పరిధిలో మెడికల్ సర్టిఫికెట్ల స్కామ్ వెలుగు చూసింది. ఈ విషయమై ముగ్గురు వ్యక్తులపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కేసు నమోదు చేసింది. విజయవాడ సీనియర్ ప్యాసింజర్ మేనేజర్ ఒంటిపూడి శివనాగప్రసాద్‌కు జారీ చేయాల్సిన మెడికల్ సర్టిఫికెట్‌ను సికింద్రాబాద్ - లాలాగూడ సెంట్రల్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణ పెండింగ్‌లో పెట్టారు. ఈ సంగతి తెలుసుకున్న విజయవాడ రైల్వే ఆస్పత్రి ఆఫీసు సూపరింటెండెంట్ హస్మత్ అలీ బావమరిది షేక్ రసూల్ రంగంలో దిగాడు. నాగప్రసాద్‌కు మెడికల్ సర్టిఫికెట్ క్లియర్ చేయిస్తే రూ.లక్ష వస్తాయని రసూల్ తన బావకు చెప్పడంతో,తాను డాక్టర్ శ్రీనివాససత్యనారాయణతో మాట్లాడతానని, ఆ డబ్బు తేవాలని అతను సూచించాడు. దాంతో నాగప్రసాద్ నుంచి రసూల్ ఆ మొత్తాన్ని సేకరించాడు. ఈ విషయం తెలిసిన డాక్టర్ శ్రీనివాససత్యనారాయణ స మాచారాన్ని సీబీఐకి చేరవేశాడు.ఈ నెల 26న హస్మత్‌అలీ, రసూల్, నాగప్రసాద్‌లపై కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించామని సీబీఐ అధికారులు తెలిపారు.


రోడ్డుపై గుంతలను మట్టితో పూడ్చి వేస్తున్న దృశ్యం

బాచుపల్లి-మియాపూర్ రోడ్డుకు మరమ్మతులు

నిజాంపేట, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లి నుంచి మియాపూర్‌కు వెళ్లే రహదారిలో గుంతలను మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు గురువారం పూడ్చారు. నిత్యం ఈ గుంతలతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారిపై ఉన్న చిన్న గుంతల్లో నీరు నిలిచి, వాహనాలు ప్రయాణిస్తున్నప్పుడు ఆ గుంతలు పెద్దవిగా తయారవుతున్నాయి. వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో గుంతల వల్ల నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు రహదారిలోని గుంతల్లో టిప్పర్లు, జేసీబీ, ట్రాక్టర్‌తో మట్టిని పూడుస్తున్నారు.

భారత్‌కు బంగారు, కాంస్య పతకాలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరుగుతున్న 6వ ఏషియన్ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో స్టాండర్డ్ పిస్టల్ జూనియర్ మెన్ విభాగంలో భారత్ బంగారు, కాంస్య పతకాలను దక్కించుకుంది. ఈ నెల 30 వరకు జరిగే ఈ పోటీల్లో భారత్ తరఫున పాల్గొన్న హైదరాబాద్ వాసి కొడవలి తనిష్క్ మురళీధర్ నాయుడు 25 మీటర్ల రేంజ్‌లో బంగారు, కాంస్యం పతకాలు గెలుపొందాడు.



వర్షం వస్తే ఇంతేనయా!

- ఇళ్లను ముంచెత్తుతున్న మురుగు
- వాజ్‌పేయినగర్ వాసుల అవస్థలు
- సమస్యను పట్టించుకోని అధికారులు


రంగారెడ్డినగర్ ప్రధాన రహదారిలో నిలిచిన నీరు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): మురుగునీటి పైప్‌లైన్‌లో మట్టి, చెత్త పేరుకుపోయి మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఇళ్లలోకి నీరు వచ్చి చేరింది. కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని వాజ్‌పేయినగర్‌లోని 1,2 వీధుల్లోకి భారీగా వచ్చిన నీరు 10 ఇళ్లల్లోకి చేరడంతో ఆ ఇళ్లలోని వారితో పాటు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● భారీ వర్షాలు కురిసినప్పుడల్లా ఇళ్లలోకి మురుగు నీరు వచ్చి చేరుతోందని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించు కోవడం లేదని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానా కాలంలో మురుగు నీటి పైప్‌లైన్‌ను శుభ్రం చేయాలనే ఆలోచన అధికారులకు రాకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. అధికారులు స్పందించి మురుగు నీటి పైప్‌లైన్‌లను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.


ఓ ఇంట్లో చేరిన మురుగు నీరు

చెరువును తలపిస్తున్న ప్రధాన రహదారి

రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ప్రధాన రహదారి చెరువును తలపిస్తోంది. ఆర్ అండ్ బీ, ఐలా అధికారుల నిర్లక్ష్యంతోనే రహదారిపై వర్షం వచ్చినప్పుడల్లా నీరు నిలుస్తోంది. పదేళ్లుగా ఈ దారిలో నీరు నిలుస్తుండటంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కనే ఉన్న వరద నీటి నాలా పై డబ్బాలు, ఇసుక, కంకర వేయడంతో ఈ పరిస్థితి దాపరిస్తోంది. ఆర్ అండ్ బీ, ఐలా అధికారులు, ప్రజా ప్రతినిధులు వర్షాకాలంలో పర్యటించి, రహదారిపై నీరు నిలువకుండా పనులు చేపడతామని చెప్పి తప్పించుకుంటున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. భారీ వర్షాలు వచ్చినపుడు రోడ్లపై నీరు నిల్వకుండా చర్యలు చేపట్టేందుకు ఏర్పాటు చేసిన మాన్‌సూన్ టీమ్స్ ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. వరద నీటిలో పడి ఎవరైనా పడిచనిపోతేనే అధికారులు స్పందిస్తారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి , మడుగును తలపిస్తున్న రహదారులను బాగు చేయాలని వారు కోరుతున్నారు.


ఇంట్లో చేరిన నీటిని బయటకు ఎత్తి పోస్తున్న మహిళ

నిమజ్జన ఘాట్ల పనులు సత్వరం పూర్తి చేయండి

●నిజాంపేట మున్సిపల్‌కమిషనర్ సాబేరు అలీ

నిజాంపేట, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని గణేశ్ త్సవ నిమజ్జనం ఘాట్స్‌ను మున్సిపల్ కమిషనర్ సాబేరు అలీ, బాచుపల్లి సీఐ సతీష్ కుమార్ పరిశీలించారు. నిజాంపేట, శ్రీరాముల కుంట, పాపయ్యకుంట, బాచుపల్లిలోని పెద్ద చెరువు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి, పనుల పు ఎలా జరుగుతున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిమజ్జన ఘాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే నిమజ్జనాలు సాఫీగా జరిగేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులను, హిందూ సంఘాల నాయకులతో మాట్లాడారు. బాచుపల్లి క్రాస్ రోడ్డు వద్ద జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోందని, నిమజ్జనం సమయంలో వివిధ కాలనీ నుంచి వచ్చే వినాయక నిమజ్జనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను మళ్లించడం, వన్‌వే రూట్లను ఏర్పాటు చెయ్యడం జరుగుతుందన్నారు. వివిధ చెరువుల వద్ద క్రేన్‌లు అందుబాటులో ఉన్నాయని, చెరువుల వద్ద వెలువడిన చెత్తను వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిజాంపేట కార్పొరేషన్ కన్వీనర్, శ్రీధర్‌రెడ్డి, నరేందర్‌చౌదరి, భిక్షపతియాదవ్, సుమన్‌రావు, రవియాదవ్, సచిన్,సంతోష్, త్రినాథ్ పాల్గొన్నారు.


ఘాట్ల పనులను పరిశీలిస్తున్న కమిషనర్ సాబేరు అలీ, బాచుపల్లి సీఐ సతీష్‌కుమార్


నిమజ్జన ఘాట్‌ను పరిశీలిస్తున్న భరత్ సింహారెడ్డి తదితరులు

భక్తులకు ఇబ్బందులు రానీయొద్దు

● బీజేపీ నేత భరత్‌సింహారెడ్డి

పేట్‌బషీరాబాద్, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి):జీడిమెట్ల డివిజన్‌లోని వెన్నెలగడ్డ చెరువు సమీపంలోని వినాయకుడి నిమజ్జన ఘాట్ వద్ద ఏర్పాట్లను బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శి భరత్ సింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనం చేసేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలను తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


హన్మంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రాలు అందజేస్తున్న పలు బస్తీల నాయకులు

'శ్మశాన వాటికకు భూమి కేటాయించాలి'

నిజాంపేట ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు బస్తీల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా శ్మశాన వాటిక ఏర్పాటు కోసం భూమిని కేటాయించాలని పలువురు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్పొరేషన్‌లోని 20,21, 22,23 డివిజన్‌ల్లో శ్రీ సాయినగర్, దేవేందర్‌నగర్, ఆదిత్యనగర్, బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్స్‌లు, రామకృష్ణ ఎన్‌క్లేవ్, వాసవి లే-అవుట్, ప్రగతి గోల్డెన్‌హిల్స్ వాసులకు సర్వే నెంబరు 186లో ఉన్న శ్మశాసన వాటిక సరిపోవడం లేదని, శ్మశాన వాటిక కోసం 3.5 ఎకరాల భూమిని కేటాయించాలని ఆయనను కోరారు. కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు మల్లికార్జున్,శేఖర్, సంతోష్ పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన హన్మంత్‌రెడ్డి

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని 20, 21, 22 డివిజన్లలో శ్మశాసన వాటికల ఏర్పాటుకు భూమి కేటాయించాలని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఆయా డివిజన్ల నాయకులతో పాటు కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ కలిసి వినతి పత్రం అందజేశారు. త్వరలోనే మీ సమస్యకు పరిష్కారం లభిస్తుందని నాయకులకు అడిషనల్ కలెక్టర్ హామీ ఇచ్చారు.


శ్రీశైలంగౌడ్‌ను కలిసిన ఎస్ఆర్‌నాయిక్ నగర్ నూతన కమిటీ సభ్యులు

కాలనీ అభివృద్ధికి ఐక్యంగా పనిచేయాలి:కూన

షాపూర్‌నగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): సుభాష్‌నగర్ డివిజన్‌లోని మోడీ బిల్డర్స్ (ఎస్ఆర్ నాయిక్‌నగర్) అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అభినందించారు. మాజీ ఎమ్మెల్యేను వారు గురువారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. శైలంగౌడ్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తమ కాలనీ అభివృద్ధికి సహకారం అందించాలని కూనను కోరారు. కాలనీలోని సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని, నూతన కార్గవర్గ సభ్యులు ఐక్యమత్యంగా ఉండి కాలనీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు ధనుంజయ్, సెక్రెటరీ చందు, ట్రెజరర్ జేసి రెడ్డి, ఉపాధ్యక్షురాలు శైలజ, కాలనీ సభ్యులు ఉదయన్, సౌరబ్‌సింగ్, మోహన్‌జా, కులకర్ణి, ఉదయన్, ఉషాకల్యాణి, రాజు, వెంకట్, గణేష్, రషీదా పాల్గొన్నారు.


టెక్ మహీంద్రా వర్సిటీ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

వర్సిటీలో డ్రగ్స్ అమ్మకాలపై ఏబీవీపీ ఆందోళన

దుండిగల్, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): బహదూర్‌పల్లిలోని టెక్ మహీంద్రా యూనివర్సిటీలో డ్రగ్స్ అమ్మకాలపై విద్యార్థి సంఘం నాయకులు భగ్గుమన్నారు. మత్తు పదార్థాల విక్రయాలను నిరసిస్తూ ఏబీవీపీ నాయకులు వర్సిటీ ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీలకు యథేచ్ఛగా డ్రగ్స్ సప్లై అవుతోందన్నారు. యాంటీ నార్కోటిక్ బ్యూరో (ఈగల్ టీమ్) అధికారుల చేపట్టిన తనిఖీల్లో టెక్ మహీంద్రా యూనివర్సిటీ బాగోతం బయట పడిందని, వైస్ ఛాన్సలర్‌ను అరెస్టు చేసి, యూనివర్సిటీ హోదాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముత్యుంజయ్, నగేష్, భరత్, వివేక్ పాల్గొన్నారు.

కరెంట్ స్తంభాన్ని బైక్ ఢీకొని యువకుడి దుర్మరణం


సాయికుమార్ మృతదేహం

జీడిమెట్ల, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): వినాయక విగ్రహాలను దర్శించుకొని బైక్‌పై వెళ్తున్న ఓ యువకుడు ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభాన్ని ఢీకొని మృతి చెందాడు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని జీడిమెట్ల బస్సు డిపో వద్ద గురువారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మన్యం జిల్లా, కురుపం గ్రామానికి చెందిన గోలి సింహాచలం కుమారుడు గోలి సాయికుమార్ (22) వెక్టర్ డైన మిక్స్ కంపెనీలో సీఎన్‌సీ ఆపరేటర్‌గా పని చేస్తూ దూలపల్లిలో స్నేహితులతో కలిసి రూమ్‌లో ఉంటున్నాడు. నగరంలోని గణేశ్ విగ్రహాలను చూసి వస్తానని స్నేహితులకు చెప్పి 27వ తేదీ రాత్రి 11 గంటలకు బైక్‌పై బయటకు వచ్చాడు. 28వ తేదీ ఉదయం 7 గంటల ప్రాంతంలో సాయికుమార్ సూరా రం వైపు నుంచి షాపూర్‌నగర్ వైపు బైక్‌పై వేగంగా వస్తూ జీడిమెట్ల డిపో సమీపంలోని పల్లవి పార్కు మూలమలుపు వద్ద కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టాడు ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఈమేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.


గణేశుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

గణనాథుడికి ప్రత్యేక పూజలు

దుండిగల్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ప్రజలంతా విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో ఎమ్మెల్యే కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అరెస్ట్ వారెంట్ పేరిట వృద్ధుడికి బెదిరింపు

●రూ.33.40 లక్షలు వసూలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): "మీకు మానవ అక్రమ రవాణా గ్యాంగుతో సంబంధాలున్నాయని, అరెస్ట్ వారెంట్ వచ్చింది" అని ఓ వృద్ధుడిని భయపెట్టిన సైబర్ నేరగాళ్లు అతని నుంచి రూ.33.40 లక్షలు వసూలు చేశారు. వివరాలిలా ఉన్నాయి. బోయినపల్లికి చెందిన వృద్ధుడి(73)కి జూలై 25న ఓ సైబర్ నేరగాడు ఫోన్ చేసి తనను తాను కర్ణాటక క్రైం బ్రాంచ్ అధికారి గౌరవ్ సారథిగా పరిచయం చేసుకున్నాడు. మానవ అక్రమరవాణా కేసులో మీ ఆధార్ కార్డు ఆధారంగా బ్యాంకు ఖాతాల వినియోగం జరిగిందని, మీపై అరెస్ట్ వారెంట్ జారీ అయిందని భయపెట్టాడు. అందుకు సంబంధించి నకిలీ పత్రాలు చూపి, విచారణ పూర్తయ్యే వరకు ఎవరితో మాట్లాడవద్దని ఆదేశించాడు. తర్వాత వీడియోకాల్‌లో మాట్లాడిన సైబర్ నేరగాడు దయానాయక్‌గా పరిచయం చేసుకుని ఫండ్ వెరిఫికేషన్ అంటూ రూ.15 లక్షలు ఆర్‌బీఐ ఖాతాలకు బదిలీ చేయాలని సూచించాడు. తర్వాత పలు కారణాలు చూపుతూ పలు మార్లు డబ్బు బదిలీ చేయించుకున్నాడు. వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత డబ్బు మీ ఖాతాలో జమ చేస్తామని చెబుతూ ఆగస్టు 8 వరకు పలు దఫాలుగా రూ.33.40 లక్షలు వసూలు చేశాడు. డబ్బు ఎప్పుడు రీఫండ్ చేస్తారని ప్రశ్నించగా, అతను స్పందించడం మానేశారు. దాంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం ఠాణాలో ఫిర్యాదు చేశాడు.

భార్య మద్యం తాగొద్దందని భర్త ఆత్మహత్య

గాజులరామారం,ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగవద్దని భార్య వారించడంతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సూరారం పోలీసుల కథనం ప్రకారం.. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన మాదాసు సాహో(34), తులసి భార్యాభర్తలు. వీరికి ఇద్దరు కుమారులున్నారు. భార్యాభర్తలు తమ పిల్లలను స్వగ్రామంలో వదిలి నాలుగేళ్ల క్రితం జీవనోపాధి కోసం నగరానికి వచ్చి సూరారంలోని విశ్వకర్మ కాలనీలో నివాసముంటున్నారు. ఇద్దరూ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నారు. కాగా, మాదాసు సాహో మద్యానికి బానిసయ్యాడు. నిత్యం తాగి భార్యతో గొడవపడేవాడు. ఇదే క్రమంలో రెండ్రోజుల క్రితం సాహో, తులసి దంపతులు గొడపడ్డారు. రోజూ మద్యం తాగుతూ డబ్బులు ఎందుకు వృథా చేస్తున్నావని భార్య నిలదీసింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన సాహో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం తాగి డ్రైవింగ్ ... వాహనదారులకు జైలు, సామాజిక సేవ

పేట్‌బషీరాబాద్, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన పలువురికి అత్వెల్లి కోర్టు జైలు, సామాజిక సేవ శిక్ష, జరిమానా విధించిందని ట్రాఫిక్ సీఐ శంకరయ్య తెలిపారు. గండి మైసమ్మకు చెందిన కృష్ణారావు, ఓల్డ్ అల్వాల్‌కు చెందిన ప్రవీణ్‌లకు 4 రోజులు జైలు శిక్ష, బోయినపల్లికి చెందిన అరవింద్‌కు 2 రోజులు జైలు, అల్వాల్‌కు చెందిన గోపాల్ , హైదరాబాద్‌కు చెందిన అశోక్, సతీష్ సింగ్‌లకు ఒక్క రోజు సామాజిక సేవ చేయాలని అత్వెల్లి కోర్టు జడ్జి తీర్పు ఇచ్చారన్నారు. వీరితో పాటు 12 మందికి రూ. 37 వేల జరిమానా విధించారన్నారు.

'బీసీల యుద్ధభేరి' పోస్టర్ ఆవిష్కరణ

బర్కత్‌పుర, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 31న రవీంద్రభారతిలో నిర్వహించే బీసీల యుద్ధభేరి మహాసభ వాల్ పోస్టర్‌ను టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, ప్రొఫెసర్ కోదండరాం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ గురువారం వేర్వేరుగా ఆవిష్కరించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ తెలిపారు. ఈ మేరకు వారిని ఈ మహాసభకు ఆహ్వానించినట్లు తెలిపారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొ. కోదండరాం తదితరులు

బాగా చదువుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని బాలిక..

జీడిమెట్ల, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): బాగా చదువుకోవాలని తల్లిదండ్రులు ఒత్తిడి చేయడంతో మనస్తాపానికి గురై ఓ బాలిక ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. జగద్గిరిగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన జరకారామ్, రాకేష్‌రెహనా దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె సంతానం. జీవనోపాధి కోసం వీరి కుటుంబం ఆరు నెలల క్రితం నగరానికి వలస వచ్చి దావూద్‌బస్తీలో ఉంటోంది. భార్యాభర్తలు అడ్డా కూలీలుగా పనిచేస్తున్నారు. బిహార్‌లో పదో తరగతి వరకు చదువుకున్న కుమార్తె రజనీకుమారి(17)ను ఇంటర్ చదివించే స్తోమత లేక స్థానికంగా ట్యూషన్‌కు పంపిస్తున్నారు. తాము కష్టపడి సంపాదిస్తున్నామని, బాగా చదువు కోవాలని తల్లిదండ్రులు కూతురిపై ఒత్తిడి తెస్తున్నారు. బిహార్‌లో హిందీలో చదువుకున్న బాలిక ఇక్కడ ఇతర భాషలు కావడంతో సక్రమంగా చదువుకోలేక పోయింది దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె గురువారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరుకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథరెడ్డి

వరద నీటి కాల్వ నిర్మాణ పనుల పరిశీలన

మియాపూర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ నారాయణ కాలేజీ నుంచి దీప్తిశ్రీనగర్ కాలనీ వరకు జరుగుతున్న వరద నీటి కాలువ పనులను గురువారం సీనియర్ నాయకుడు రఘునాథ రెడ్డితో కలిసి మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వరద నీటి కాలువ నిర్మాణ పనులు త్వరలో పూర్తిచేసి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని అధికారులను కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో డివిజన్‌లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.


అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

వరదనీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలి

హైదర్‌నగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ భాగ్యనగర్ కాలనీ పద్మావతి ప్లాజా, కేఎస్ బేకరీ రోడ్డు లో భారీ వర్షాలకు అపార్ట్‌మెంట్ సెల్లార్ మునుగుతుందని స్థానికులు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ గురువారం అపార్ట్‌మెంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాలకు అపార్ట్‌మెంట్ సెల్లార్ మునుగుతుందని, ప్రజలు ఇబ్బందులు పడకుండా వరదనీరు సాఫీగేలా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, ఎస్ఆర్‌పీ సత్యనారాయణ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ సూపర్‌వైజర్ నరేంద్ర, హైడ్రా సూపర్‌వైజర్ పృథ్వీ, కాలనీ వాసులు పాల్గొన్నారు.


రోడ్డుపై గుంతలు పూడ్చుతున్న ట్రాఫిక్ సిబ్బంది

రోడ్డుపై గుంతలు పూడ్చివేత

మియాపూర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేని వర్షాలతో రోడ్లపై ఏర్పడిన గుంతలను ట్రాఫిక్ సిబ్బంది పూడ్చివేశారు. వర్షాల కారణంగా జాతీయ రహదారిపై పలు చోట్ల గుంతలు ఏర్పడటంతో వాటిలో వర్షంనీరు నిలుస్తోంది. దీంతో వాహనదారులకు ఇబ్బంది కరంగా మారింది. రంగంలోకి దిగిన మియాపూర్ ట్రాఫిక్ సిబ్బంది ప్రణామ్ ఆస్పత్రి పరిసరాల్లో రోడ్డుపై ఉన్న గుంతల్లో కాంక్రీట్ మిశ్రమం వేసి పూడ్చివేశారు.



ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

నేత్రదానంపై అవగాహన ర్యాలీ

చందానగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకుని ఇతరులకు తెలియజేయాలని చందానగర్ ఇన్‌స్పెక్టర్ సుంకరి విజయ్‌కుమార్ అన్నారు. వాసన్ ఐ బ్యాంక్, వాసన్ ఐ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం చందానగర్‌లో నేత్రదానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చందానగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుంకరి విజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేత్ర దానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. సామాజిక కార్యకర్త కొండ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. దేశంలో అనేకమంది కార్నియల్‌తో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్నియల్ అంధత్వాని తగ్గించేందుకు సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు. వాసన్ ఐ కేర్ డాక్టర్ రతన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు, రేపు ఎంసీపీఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశాలు

మియాపూర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మియాపూర్ ముజఫర్ అహ్మద్ నగర్‌లో ఆగస్టు 29, 30 తేదీల్లో ఎంసీపీఐ(యు) రాష్ట్రస్థాయి కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాలకు వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరై ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో జరుగుతున్న పరిణామాలతో పాటు రాష్ట్రంలో జరగనున్న స్థానిక ఎన్నికలు,ప్రభుత్వం అమలు చేయాల్సిన హామీలపై చర్చించనున్నట్లు తెలిపారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి నిర్వహణపై ప్రకటన చేస్తామన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



బాలానగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి ఎస్ఆర్ఎస్‌పే గేటు ఎదురుగా ఉన్న బాలానగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని బాలానగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి వెళ్లి విచారించగా చనిపోయిన వ్యక్తి బాలానగర్‌లో భిక్షాటన చేస్తూ ఉండే వాడని సొంతూరు, బంధువులు ఎవరో తెలియదని వారు పోలీసులకు తెలిపారు. దీంతో బాలానగర్ సీఐ నర్సింహరాజు ఆదేశాలతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకున్న ఎస్సై హాజీమియా మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించి మృతుడి వివరాల కోసం ఆరా తీస్తున్నాడు. మృతుడు నలుపు రంగు ప్యాంటు, నీలం రంగు షర్టు ధరించి ఉన్నాడని, వ్యక్తిని ఎవరైనా గుర్తు పడితే 9490617114, 8712663384 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు.


వివేకానందనగర్ గాంధీహైట్స్‌లో గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


కూకట్‌పల్లి రామాలయం వద్ద గణపతి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి


ఆల్విన్‌కాలనీ డివిజన్ సాయినగర్ వెస్ట్‌లో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

వైభవంగా వినాయకచవితి వేడుకలు

హైదర్‌నగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వివేకానందనగర్ గాంధీహైట్స్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద గణనాథుడికి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పూజలు చేశారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ సాయినగర్ వెస్ట్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, కూకట్‌పల్లి రామాలయం వద్ద వివేకానందనగర్ కార్పొరేటర్ మాదవరం రోజాదేవి గణనాథుడికి పూజలు చేశారు.

భెల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీల్లో..

భెల్‌కాలనీ, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీ, విద్యుత్ నగర్‌లలో వినాయకచవితి నవరాత్రి మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండపాల్లో కొలువుదీరిన గణనాథులకు భక్తులు పూజలు నిర్వహించారు. విభిన్న రూపాలతో వినాయకుడు దర్శనమివ్వగా, ప్రజలు భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు చేశారు. టౌన్‌షిప్‌లోని పలు కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన మండపాల్లో ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, మోహన్‌గౌడ్, భాస్కర్, సంపత్ తదితరులు మండపాల్లో జరిగిన పూజల్లో పాల్గొన్నారు.


ఓ మండపంలో కొలువుదీరిన గణేశుడు


పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి


గచ్చిబౌలి గోపన్‌పల్లిలోని డైమండ్‌హిల్స్‌లో కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్న రవికుమార్‌యాదవ్

ఆల్విన్‌కాలనీలో..

హైదర్‌నగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ తులసి వనం అపార్ట్‌మెంట్‌లో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను తులసివనం ఉమెన్స్ వెల్ఫేర్ సెక్రటరీ శిరీష జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భరతనాట్యం, పురాణ కథలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, గణేష్ కమిటీ చైర్మన్ డీవీఎస్ రాజు, పీఎస్ఎన్‌రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జడ్సీ హేమంత్ బోర్ఖడే


మాదాపూర్ దుర్గంచెరువును పరిశీలిస్తున్న ఉపకమిషనర్ ప్రశాంతి

ముమ్మరంగా నిమజ్జన ఏర్పాట్లు

గచ్చిబౌలి, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. సర్కిల్ పరిధిలోని కొండాపూర్, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి డివిజన్లలో భారీ సంఖ్యలో వినాయకులు కొలువుదీరారు. అందుకు అనుగుణంగా నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నామని ఉపకమిషనర్ ప్రశాంతి పేర్కొన్నారు. గతంలో మల్కం చెరువు, దుర్గం చెరువు, నల్లగండ్ల పెద్దచెరువు, గోపీచెరువుల్లో వినాయక నిమజ్జనాలు జరిగేవని, అయితే ఈ ఏడాది అదనంగా లింగంపల్లిలోని చాకలి చెరువు, గోపన్‌పల్లి చెరువు వద్ద కొలన్లు ఏర్పాటు చేశామని ఆమె వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని, విగ్రహాలను తీసుకొచ్చే రోడ్లకు మరమ్మతులు చేసినట్లు తెలిపారు.


నిమజ్జనాలకు సిద్ధమైన కొలను

ఏర్పాట్ల పరిశీలన..

గచ్చిబౌలి, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): గణేశ్ నిమజ్జనాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను గురువారం శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే తనిఖీ చేశారు. శానిటేషన్, రోడ్ల స్థితి, చెరువుల వద్ద నిమజ్జన కొలన్లను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలని, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన దుర్గంచెరువు, మల్కంచెరువు, గోపీచెరువు, నల్లగండ్ల చెరువులను పరిశీలించారు. సాకిచెరువు వద్ద బేబీ పాండ్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు గంగారం చెరువు చుట్టుపక్కల ప్రాంతాల్లో డెంగ్యూ కేసులను గుర్తించామని, నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శానిటేషన్, లేక్స్, ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌సీఆర్‌లో మెడికల్ సర్టిఫికెట్ జారీ స్కాం

- సికింద్రాబాద్ డాక్టర్‌కు రూ.లక్ష లంచం ఎర
- ముగ్గురిపై సీబీఐ కేసు నమోదు

హైదరాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్) పరిధిలో మెడికల్ సర్టిఫికెట్ల స్కామ్ వెలుగు చూసింది. ఈ విషయమై ముగ్గురు వ్యక్తులపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కేసు నమోదు చేసింది. విజయవాడ సీనియర్ ప్యాసింజర్ మేనేజర్ ఒంటిపూడి శివనాగప్రసాద్‌కు జారీ చేయాల్సిన మెడికల్ సర్టిఫికెట్‌ను సికింద్రాబాద్ - లాలాగూడ సెంట్రల్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణ పెండింగ్‌లో పెట్టారు. ఈ సంగతి తెలుసుకున్న విజయవాడ రైల్వే ఆస్పత్రి ఆఫీసు సూపరింటెండెంట్ హస్మత్ అలీ బావమరిది షేక్ రసూల్ రంగంలో దిగాడు. నాగప్రసాద్‌కు మెడికల్ సర్టిఫికెట్ క్లియర్ చేయిస్తే రూ.లక్ష వస్తాయని రసూల్ తన బావకు చెప్పడంతో, తాను డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణతో మాట్లాడుతానని, ఆ డబ్బు తేవాలని అతను సూచించాడు. దాంతో నాగప్రసాద్ నుంచి రసూల్ ఆ మొత్తాన్ని సేకరించాడు. ఈ విషయం తెలిసిన డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణ సమాచారాన్ని సీబీఐకి చేరవేశాడు. ఈ నెల 26న హస్మత్‌అలీ, రసూల్, నాగప్రసాద్‌లపై కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించామని సీబీఐ అధికారులు తెలిపారు.

క్షతగాత్రులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే

కూకట్‌పల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ సిలిండర్ ప్రమాదవశాత్తు పేలి ఏడుగురికి తీవ్రగాయాలు కావడంతో వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వం తరఫున వారిని ఆదుకుంటామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్‌పల్లి డివిజన్ ఆస్‌బెస్టాస్ కాలనీలో గురువారం ఉదయం ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలడంతో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. భవనం కూడా కూలిపోయిన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సంఘటన స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనపై పూర్తి వివరాలు స్థానికులనడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని, గాయపడినవారికి మెరుగైన వైద్యం అందేలా చూస్తామని బాధితులు ధైర్యంగా ఉండాలని కోరారు. తనవంతు ఆర్థికసాయం కూడా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సీఐ నర్సింహా, కాలనీఅధ్యక్షుడు నరేశ్, మాజీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, నాయకులు ఎల్లంనాయుడు, మహమ్మద్ హుసేన్, రఫిక్, నర్సింలు పాల్గొన్నారు.

భారత్‌కు బంగారు, కాంస్య పతకాలు



హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరుగుతున్న 6వ ఏషియన్ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో స్టాండర్డ్ పిస్టల్ జూనియర్ మెన్ విభాగంలో భారత్ బంగారు, కాంస్య పతకాలను దక్కించుకుంది. ఈ నెల 30 వరకు జరిగే ఈ పోటీల్లో భారత్ తరఫున పాల్గొన్న హైదరాబాద్ వాసి కొడవలి తనిష్క్ మురళీధర్ నాయుడు 25 మీటర్ల రేంజ్‌లో బంగారు, కాంస్యం పతకాలు గెలుపొందాడు.

వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

షాపూర్‌నగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): వరదనీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు గాజులరామారం డివిజన్ ఆదర్శనగర్ కాలనీలోని ఇళ్లలోకి నీరు చేరిందని తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం ఆ కాలనీకి వెళ్లి వరద నీటి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి వరద, మురుగునీటి సమస్యలను పరిష్కరించామని, ఎత్తైన కాలనీల నుంచి వస్తున్న వర్షపు నీరు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి చేరుతోందని ఆయన అన్నారు. ఎస్ఎన్‌డీపీ పథకం కింద ఇప్పటికే అనేక నాలాలను అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా వర్షపు నీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులకు ఫోన్ చేసి యుద్ధప్రాతిపదికన ఆదర్శనగర్ కాలనీలోని వరద నీటి సమస్యను పరిష్కరించడంతో పాటు సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కాలనీ అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి సాగర్‌రావు, కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి, సలహాదారు దయాకర్ పాల్గొన్నారు.


ఆదర్శనగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొ. కోదండరాం తదితరులు

బీసీల యుద్ధభేరి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

బర్కత్‌పుర, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 31న రవీంద్రభారతిలో నిర్వహించే బీసీల యుద్ధభేరి మహాసభ వాల్ పోస్టర్‌ను టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, ప్రొఫెసర్ కోదండరాం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ గురువారం వేర్వేరుగా ఆవిష్కరించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ తెలిపారు. ఈ మేరకు వారిని ఈ మహాసభకు ఆహ్వానించినట్లు తెలిపారు.

అరెస్ట్ వారెంట్ పేరిట వృద్ధుడికి బెదిరింపు

- రూ.33.40 లక్షల వసూలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మీకు మానవ అక్రమరవాణా గ్యాంగుతో సంబంధాలున్నాయని, అరెస్ట్ వారెంట్ వచ్చిందని ఓ వృద్ధుడిని భయపెట్టిన సైబర్ నేరగాళ్లు అతని నుంచి రూ.33.40 లక్షలు వసూలు చేశారు. వివరాలిలా ఉన్నాయి. బోయినపల్లికి చెందిన వృద్ధుడి(73)కి జూలై 25న ఓ సైబర్ నేరగాడు ఫోన్ చేసి తనను తాను కర్నాటక క్రైం బ్రాంచ్ అధికారి గౌరవ్ సారథిగా పరిచయం చేసుకున్నాడు. మానవ అక్రమరవాణా కేసులో మీ ఆధార్ కార్డు ఆధారంగా బ్యాంకు ఖాతాల వినియోగం జరిగిందని, మీపై అరెస్ట్ వారెంట్ జారీ అయిందని భయపెట్టాడు. అందుకు సంబంధించి నకిలీ పత్రాలు చూపి, విచారణ పూర్తయ్యే వరకు ఎవరితో మాట్లాడవద్దని ఆదేశించాడు. తర్వాత వీడియోకాల్‌లో మాట్లాడిన సైబర్ నేరగాడు దయానాయక్‌గా పరిచయం చేసుకుని ఫండ్ వెరిఫికేషన్ అంటూ రూ.15 లక్షలు ఆర్‌బీఐ ఖాతాలకు బదిలీ చేయాలని సూచించాడు. తర్వాత పలు కారణాలు చూపుతూ పలుమార్లు డబ్బు బదిలీ చేయించుకున్నాడు. వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత డబ్బు మీ ఖాతాలో జమ చేస్తామని చెబుతూ ఆగస్టు 8 వరకు పలు దఫాలుగా రూ.33.40 లక్షలు వసూలు చేశాడు. డబ్బు ఎప్పుడు రీఫండ్ చేస్తారని ప్రశ్నించగా, అతను స్పందించడం మానేశారు. దాంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం ఠాణాలో ఫిర్యాదు చేశాడు.



కమాన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

ఫిరోజ్‌గూడ కమాన్ పనుల పరిశీలన

బాలానగర్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సొంత నిధులతో బాలానగర్ ఫిరోజ్‌గూడ ఎంట్రన్స్ వద్ద నిర్మిస్తున్న కమాన్ (ముఖద్వారం) నిర్మాణం పనులను కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు కావలసిన అభివృద్ధి పనుల కోసం సొంత నిధులను సైతం ఖర్చు చేస్తున్న ఎమ్మెల్యేకు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎడ్ల ప్రభాకర్, కృష్ణమూర్తి, ఎర్రమహేష్, శశి ముదిరాజ్, చంద్రమౌళి, మల్లికార్జున్, మందడి సుధాకర్ రెడ్డి, గౌతమ్ తదితరులు కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి వెంట ఉన్నారు.


ఓ కాలనీలో జెండా దిమ్మె వద్ద పడేసిన కేబుల్ బండిళ్లు

కత్తిరించిన కేబుళ్లు రోడ్డుమీదే..

అల్లాపూర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున జరిగిన దుర్ఘటన తదితర కారణాలతో అనేక చోట్ల విద్యుత్ శాఖ స్తంభాలకు బిగించిన కేబుళ్లను కత్తిరించిన విషయం విదితమే. ఈ కేబుల్ బండిళ్లు ఎక్కడికక్కడ వదిలేయటంతో వాహనదారులకు ప్రమాదం స్తంభాల స్థాయి నుంచి నేలమీదకు వచ్చిందని పలువురు విమర్శిస్తున్నారు. అసలే వానలు, అందునా వినాయకుడి మండపాలు రాత్రిళ్లు కరెంటు పోతే కేబుల్ బండిళ్లు కనిపించక ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. అల్లాపూర్ డివిజన్ పర్వతా నగర్, వివేకానంద నగర్, తులసి నగర్, లక్ష్మీ నగర్, న్యూ అల్లాపూర్ గాయత్రి నగర్, శివాజీ నగర్, రాజీవ్ గాంధీ నగర్, హరి నగర్, వి.రామారావు నగర్‌లోనూ ఇదే పరిస్థితి. కత్తిరించిన కేబుళ్లను తరలించాల్సిన కనీస బాధ్యతలు తీసుకోకుండా అటు ఆ శాఖ కానీ, ఇటు జీహెచ్ఎంసీ కానీ పట్టించుకున్న పాపాన పోలేదు.